జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక




శుక్రవారం 18.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-28 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## చేనేత కార్మికులకు
# షర్మిల హామీలు

- అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతలకు రుణమాఫీ
- అర్హులందరికీ సబ్సిడీపై రుణాలు
- చేనేత యంత్రాలకు ఉచిత విద్యుత్
- ముడి సరుకులపై రాయితీ
- కార్మికులకు ఆరోగ్య బీమా, జీవిత బీమా సదుపాయం
- 'చేనేత సదస్సు' లో వెల్లడించిన షర్మిళ
- 28వ రోజూ జోరుగా సాగిన పాదయాత్ర

**హైదరాబాద్, మార్చి 17 అక్షర వెలుగు డెస్క్ :** ప్రజాప్రస్థానంలో భాగంగా 28వ రోజు వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరి నియోజకవర్గం భూదాన్ పోచంపల్లి మండలంలో పాదయాత్ర చేపట్టారు. గురువారం ఉదయం మండలంలోని వంకమామిడి గ్రామంలో పాదయాత్ర ప్రారంభమైంది. గ్రామస్తులు, వైయస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాదయాత్రలో పాల్గొన్నారు. మహిళలు దారి పొడవునా కోలాటాలు ఆడి స్వాగతం పలికారు. వంకమామిడి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం శివారెడ్డిగూడెం క్రాస్ కు పాదయాత్ర చేరుకుంది. అక్కడి నుంచి దంతూర్ గ్రామం, జిబ్లక్ పల్లి, కనుముక్కుల గ్రామాల మీదుగా పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా వైయస్ షర్మిల గారు మహిళలు, రైతులు, వృద్ధులు, కార్మికుల, కూలీలతో మాట్లాడి, వారి కష్టాలు తెలుసుకున్నారు. ఎవరూ అధైర్య పడవద్దని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం భూదాన్ పోచంపల్లికి పాదయాత్ర చేరుకుంది. అక్కడ ఆచార శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వైయస్ షర్మిల పూలమాల వేసి నివాళి అర్పించారు. గ్రామంలో నిర్వహించిన 'చేనేత సదస్సు'కు హాజరయ్యారు. చేనేత కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ షర్మిల గారు మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు మంచి చేసిందంటే వైయస్ఆర్ గారు మాత్రమే. ఆయన పాలనలో చేనేత కార్మికులు రుణమాఫీ జరిగింది. రాయితీపై రుణాలు అందజేశారు. నూలు మీద పన్ను తగ్గించారు. సబ్సిడీపై ముడి సరుకులు అందజేశారు. ఇప్పుడున్న కేసీఆర్ చేనేతలను నట్టేట ముంచుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత జనాభాను తగ్గించి చూపిస్తున్నారు. బడ్జెట్?లో చేనేత కార్మికులకు కేటాయించిన నిధులను విడుదల చేయడం లేదు. (మిగతా 3వ పేజీలో)







# నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రం

### రాష్ట్ర పురపాలక , ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి కే. తారకరామారావు

- కరీంనగర్ లో మానేరు రివర్ ఫ్రంట్, అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పాల్గొన్న రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు





**కరీంనగర్, మార్చి 17 (అక్షర వెలుగు):** కరీంనగర్ మార్కెడ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. ముందుగా కరీంనగర్ పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్ కు తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల వద్ద మంత్రి గంగుల కమలాకర్, ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మానేరు వంతెనపై ఏర్పాటుచేసిన 24 7 నీటి సరఫరా పైలాన్ ను, రూ. 410 కోట్లతో మానేరు రివర్ ఫ్రంట్ పనుల ప్రారంభోత్సవానికి సంబంధించిన శిలాఫలకాలను మంత్రి కేటీఆర్ బటన్ నొక్కి ఆవిష్కరించారు. అనంతరం మార్కెడ్ మైదానానికి చేరుకొని అక్కడ నగరంలో రూ. 615 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు శిలాఫలకం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కె టి ఆర్ మాట్లాడుతూ తాను కరీంనగర్ బిడ్డ నే అని, మిషన్ ఆసుపత్రి లో పుట్టానాని తెలిపారు. ఇక్కడి సెయింట్ జోసేప్ పాఠశాల లో చదువుకున్నానని అన్నారు. జిల్లా అభివృద్ధికి మంత్రి గంగుల కమలాకర్ విశేష కృషి చేస్తున్నాడని అభినందించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ గాడ్ ఆఫ్ తెలంగాణ కేసీఆర్ అయితే.. ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ కేటీఆర్ అని అన్నారు. కేసీఆర్ పుట్టిన గడ్డపై తాను కూడా పుట్టడం తన అదృష్టమని తెలిపారు. దేశానికే తలమానికంగా మానేరు రివర్ ఫ్రంట్ నిలుస్తుందని తెలిపారు. రూ. 1065 కోట్లతో ఇవాళ ఒక్కరోజే అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసామని అన్నారు. కరీంనగర్ కోసం ఏది అడిగినా కేసీఆర్ కాదనకుండా నిధులిస్తున్నారని తెలిపారి. ఈ సమావేశంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీలు కూర రఘోత్తమరెడ్డి , పాడి కౌశిక్ రెడ్డి , ఎల్. రమణ, ఎమ్మెల్యే వి. సతీష్ బాబు, మేయర్ వై. సునీల్ రావు, డిప్యూటీ మేయర్ స్వరూప రాణి, సూడా చైర్మన్ రామకృష్ణారావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, కలెక్టర్ ఆర్ వి కర్ణన్, అదనపు కలెక్టర్ అగర్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ మిట్టల్, మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.












## సంపాదకీయం


### విద్యాసంస్థలను వివాదాలకు దూరం చేయాలి

విద్యాసంస్థల్లో యూనిఫామ్ నియమానికి విద్యార్థులు కట్టుబడాల్సిందేనని కర్నాటక హైకోర్టు తీర్పు చెప్పడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించే వారికి చెంపపెట్టుగా భావించాలి. నిజానికి స్కూళ్లలో ఒకే రకమైన సంస్కృతికి విద్యాశాఖ ఇప్పటికైనా కృషి చేయాలి. పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో విషబీజాలు నాటుకునేలా తాము ఫలాన మతానికి చెందిన వారమన్న భావన లేకుండా చేయాలి. విద్యాసంస్థలకు మద్దతుగా కర్ణాటక ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను సమర్థించడం ద్వారా హైకోర్టు సముచిత తీర్పును ఇచ్చింది. ప్రధానంగా విద్యాసంస్థల్లో అక్కడి నియమాలకు ఎవరైనా కట్టుబడి వ్యవహరించాల్సిందేనని నిర్దేశించినట్టు భావించాలి. ఇది మతాల మధ్య చిచ్చును రెచ్చగొట్టేదిగా ఉండరాదు. బాల్యంలో మతపరమైన విషబీజాలు నాటుకోకుండా చూడాల్సిన అవసరాన్ని ఎత్తిచూపింది. నిజానికి ఇప్పటికైనా విద్యాసంస్థల్లో ఒకేరకమైన డ్రెస్ కోడ్ అన్నది ఏకాభిప్రాయ సాధనకు లేదా మనమంతా సమాన భావం అన్న ఉద్దేశ్యాన్ని ప్రచారం చేయడానికే అన్నది గుర్తించాలి. పేద,ధనిక తేడా లేకుండా చేయాలన్న సంకల్పంతోనే యూనిఫామ్ విధానాన్ని పాటిస్తున్నారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రాన్ని కుదిపేసిన హిజాబ్ ధారణ వివాదంలో ఆ రాష్ట్ర హైకోర్టు మంగళవారం ప్రకటించిన తీర్పు ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ తీర్పు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను, మతస్వేచ్ఛను కాలదన్నేదిగా ఉందని యథావిధిగా కొందరు ధ్వనించవచ్చు వాదిస్తూనే ఉన్నారు. హిజాబ్ మతప్రాధాన్యాన్ని గుర్తించ కపోవడం, హిజాబ్ మతప్రాధాన్యం మీద ఒక ధర్మాసనం విస్తృతంగా లోతుగా వ్యాఖ్యానించడం బహుశా ఇదే ప్రథమం కావచ్చు. తరగతిగదిలో మత పరమైన నిబంధనలను ఆమోదించేలా చేస్తే విద్యార్థుల్లో విభేదాలు మొలకెత్తే ప్రమాదం ఉంది. ఇది ఇరువర్గాలకు కూడా మంచిది కాదు. మతవిశ్వాసాలకు విఘాతం కలుగుతుందని భావించే ఎవరికి వారికి స్వేచ్ఛను ఇచ్చే విద్యాలయాలు మతపరమైన ప్రదర్శనలకు వేదిక లు కాగలవని ప్రజలు గుర్తించాలి. పైగా, విద్యాసంవత్సరం మధ్యలో ఈ వివాదం ఎలా పుట్టుకువచ్చిందని అనుమానపడటం, అసాంఘికశక్తుల ప్రమేయం ఉన్నదేమోనని వ్యాఖ్యానించడం విశేషం. ఇక, హిజాబ్ మత ప్రాధాన్యం విషయంలో పిటిషన్ల వాదనను కాదన్నప్పటికీ, వారి ప్రాథమికహక్కులను దృష్టిలో పెట్టుకొని న్యాయస్థానం తీర్పు వెలువడవచ్చునని కొందరు వేసిన అంచనాలు కూడా ఇప్పుడు తప్పాయి. ఒకరికి పోటీగా మరొకరు వస్త్రప్రదర్శన నిర్వహించే ప్రమాదం కూడా తప్పింది. యూనిఫామ్ విషయంలో ఇప్పటివరకు పాటించిన సంస్థలు తమ విద్యాలయాల్లో తాజాగా ఎలాంటి మతపరమైన వస్త్రధారణ లేకుండా ఆంక్షలు విధించే అవకాశం ఏర్పడింది.అన్ని మతాలవారితో కలసి చదువుకోవాల్సిన సమతా భావన ఏర్పడనుంది. ఈ తీర్పును హుందాగా స్వీకరించి ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నతంగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత ఉంది.

ఎడిటర్

## చేనేత కార్మికులకు
# షర్మిల హామీలు

(మొదటి పేజీ తరువాయి..)తెలంగాణ ఉద్యమంలో చేనేత కార్మికులు కూడా ముఖ్య పాత్ర పోషించారు. కానీ తెలంగాణ వచ్చాక.. చేనేతల బతుకులు మారలేదు. అప్పుల బాధతో కార్మికులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. రోజంతా కష్టపడినా రూ.200 కూలీ దక్కడం లేదు. ఇంటిల్లిపాది భార్యాభర్తలు, పిల్లలు నెలంతా కష్టపడితే రూ.10వేల ఆదాయం మాత్రమే వస్తోంది. వాటితో కార్మికులు ఎలా బతుకుతారు? పిల్లలను ఎలా చదివిస్తారు? రోగమొస్తే ఎక్కడ చూపెట్టుకుంటారు? చేనేత కార్మికులు పూట గడవడానికి ఎంతో కష్టపడుతున్నారు. మగ్గం పని చేసి చేసి, మోకాళ్లు దెబ్బతింటున్నాయి. కంటి సమస్యలు వస్తున్నాయి. రసాయనాలతో ఊపిరితిత్తులు కరాబ్ అవుతున్నాయి. ఆరోగ్య పరంగా చేనేత కార్మికులను ఆదుకునే నాథుడే లేడు. కేసీఆర్ గారు వరంగల్ లో కాకతీయ టెక్స్ టైల్ పార్క్ పెడతామన్నారు. శంకుస్థాపన చేశారే తప్ప ఇప్పటివరకు ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదు. ప్రత్యేక రాష్ట్రంలోనూ చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఆగలేదు. ఎందరో కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేసీఆర్ మాత్రం స్పందించడం లేదు. చేనేత కార్మికులకు కేసీఆర్ చేసిందేమీ లేదు. రుణమాఫీ చేయలేదు, జీవిత బీమా ఇవ్వలేదు. రంగులు, రసాయనాల మీద సబ్సిడీ కూడా లేదు. ముడి సరుకుల రేట్లు పెంచి కార్మికులపై భారం మోపారు. కరోనా సమయంలో నేతన్నలు తీవ్ర ఇబ్బందులు పడ్డా ఏ ఒక్కరినీ ఆదుకోలేదు. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అన్నారు పెద్దలు. కేసీఆర్ తెలంగాణను సర్వనాశనం చేసి, దేశం ఏలడానికి బయలుదేరుతుండు. వైయస్ఆర్ ఐదేండ్లలోనే అద్భుతం చేసి చూపించారు. రైతులతో పాటు చేనేత కార్మికులకూ రుణమాఫీ చేశారు. అన్నదాతలకు ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిన మొట్టమొదటి నాయకుడు వైయస్ఆర్. ఐదేండ్లలో ఒక్క పన్ను పెంచకుండా అద్భుతమైన పాలన సాగించారు. రైతులకు రుణమాఫీ చేశారు. పేదింటి బిడ్డలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చి, ఉన్నత చదువులు చదించారు. వైయస్ఆర్ గారు పేదల గురించి మాత్రమే ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేశారు. 108, 104 సేవల ద్వారా ఉచిత వైద్యం అందించారు. ఐదేండ్లలో మూడు సార్లు నోటిఫికేషన్లు వేసి లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారు. ప్రైవేటు రంగంలోనూ లక్షలాది ఉద్యోగాలు కల్పించారు. వైయస్ఆర్ పాలనలో నిరుద్యోగులు ఎవ్వరూ ఆత్మహత్యలు చేసుకోలేదు. గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు పెరగలేదు. ఇప్పుడున్న కేసీఆర్ మాత్రం మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను దగా చేస్తున్నారు. రైతులు ఏ పంట వేయాలో కేసీఆరే డిసైడ్ చేస్తుండు. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదు. ఇన్సూరెన్స్ కూడా ఇవ్వడం లేదు. కేవలం 3లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి, 36లక్షల మందికి ఎగ్గొట్టాడు. కేసీఆర్ ఒక్క మాటా నిలబెట్టుకోలేదు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానన్నడు. మూడెకరాలు భూమి ఇస్తానన్నడు.. డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానన్నాడు. కేసీఆర్ ను నమ్మి, ముఖ్యమంత్రిని చేస్తే బంగారు తెలంగాణ పేరుతో బారుల తెలంగాణ, బీరుల తెలంగాణ చేశాడు. వైయస్ఆర్ ఉన్నపుడు మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చారు. కేసీఆర్ మాత్రం మహిళలకు కనీసం రుణాలు కూడా ఇవ్వడం లేదు. కేసీఆర్ పాలనలో పిల్లలు చదువుకునే పరిస్థితి కనిపించడం లేదు. కష్టం మనది.. దోచుకోవడం కేసీఆర్ కుటుంబానిది. కేసీఆర్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. వందలాది మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా.. దున్నపోతు మీద వాన పడ్డట్టుగా కేసీఆర్ లో మాత్రం చలనం లేదు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని నాశనం చేశారు. నాలుగు లక్షల కోట్ల అప్పు చేసి, ప్రతి కుటుంబంపై నాలుగు లక్షల అప్పు పెట్టారు. మాట తప్పని, మడమ తిప్పని వైయస్ఆర్ బిడ్డగా మాటిస్తున్నాను. చేనేతల కార్మికుల తలరాతను మారుస్తాం. అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తాం. అర్హులందరికీ సబ్సిడీపై రుణాలు అందజేస్తాం. చేనేత యంత్రాలకు ఉచిత కరెంట్ అందిస్తాం. రంగులు, రసాయనాలు, ఇతర ముడి సరుకులు రాయితీపై అందజేస్తాం. కార్మికులందరికీ ఆరోగ్య బీమా కల్పించి, ఉచిత వైద్యం అందజేస్తాం. జీవిత బీమా సదుపాయం కల్పించి, ఆదుకుంటాం. రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన పోవాలి. వైయస్ఆర్ సంక్షేమ పాలన రావాలి. ఆత్మహత్యలు ఆగాలి.. అభివృద్ధి జరగాలి. ప్రజా సమస్యలపై పోరాటానికే తెలంగాణ పార్టీ పుట్టింది. మీ అందరి ఆశీర్వాదంతో వైయస్ఆర్ తెలంగాణ పార్టీని అధికారంలోకి తీసుకొస్తాం. మళ్లీ వైయస్ఆర్ సంక్షేమ పాలన తిరిగి సాధిస్తాం అని ఈ సందర్భంగా తెలిపారు.




# రంగుల హరివిల్లు హెూలీ

## నేడు హెూలీ పండుగ ప్రత్యేకం

వసంత రుతు ఆగమనానికి సంకేతం. రాలే ఆకులు రాలుతూ ఉంటే వచ్చే ఆకులు వస్తూ. కొత్త కోరికలు చిగురులు తొరుగుతూ ఉంటాయన్నమాట. రంగులు లేని లోకం లేదు. లోకంలో లేని రంగులూ లేవు. అందుకు ప్రతీకగా జరుపుకునే పండగే హెూలీ, మనిషి జీవితం రాగరంజితంగా సప్తవర్ణ శోభితంగా ఉండాలన్నది సందేశం. పురానగాథ ఏమిటంటే, లోకకల్యాణం కోసం దేవతల కోరిక మేరకు తన స్నేహితుడైన వసంతుడిని వెంటబెట్టుకుని వెళ్లి తపోదీక్షలో మునిగి ఉన్న పరమేశ్వరునిపై విరిబాణాలను సంధించి ఆయన మనస్సును చలింపజేసేందుకు ప్రయత్నిస్తాడు మన్మధుడు. తపోభంగం కావడంతో శివుడు తన మూడోకన్ను తెరిచి మన్మధుణ్ణి మసి చేస్తాడు. అయితే, మన్మధుడి భార్య రతీదేవి పార్వతీ దేవికి భక్తురాలు కావడంతో సుమంగళిగా ఉండాలన్న పదాన్ని అనుగ్రహించింది పార్వతి ఆమెకు ఆ వరభంగం కాకుండా ఉండేందుకు, మన్మథుణ్ణి తిరిగి బతికిస్తారు పరమేశ్వరుడు, అయితే, అతను రతీదేవికి తప్ప మరెవరికీ తన రూపంలో కనిపించదు, రూపం కోల్పోయిన మన్మధుడు ఆనాటి నుంచి మనుషుల మనస్సులలో దాగి ఉండి, తన బాణాల ద్వారా వారి అసలు పని నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఇక్కడ మన్మధుడు అంటే మనస్సును మధించేవాడని అర్థం. మనిషిలో దాగి ఉన్న కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే ఆరు అంతః శత్రువులు మనస్సును మధిస్తాయి. వాటినే అరిషడ్వర్గాలు అంటారు. మనిషిని పతనం చేసే ఈ జరుగుణాలనూ అదుపులో ఉ వుంటాయి. అదేవిధంగా, పాతకోరికలు మరుగున పడుతూ ఉంటే ంచుకోవాలని చెప్పేందుకే పరమేశ్వరుడు కామదేవుడిని భవ్యం దేశాడు. ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకునేందుకే, ఈశ్వరుడు కాముణ్ణి భస్మం చేసిన రోజైన ఫాల్గుణ శుద్ధపూర్ణిమకు ముందురోజు గ్రామాలలో కానుదేవుని ప్రతిమను తయారు చేసి ఊరేగింపుగా తీసుకెళతారు. యువకులంతా కలిసి కామదహనం చేస్తారు. ఫాల్గుణు పూర్ణిమనాడు పెళ్లికాని యువతీ యువకులు ఒకచోట చేరి, వసంతం కలిపిన నీటిని ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. దీనిద్వారా వారికి లేలేత ఆకులను చిగురింపచేసుకోవాలి. గల పరస్పర ప్రేమను బహిరంగంగా వ్యక్తం చేసుకుంటారు. పెద్దలు వారి ప్రేమను ఆమోదిస్తారు. రాధాకృష్ణుల రంగుల కేళీ: రాధాకృష్ణులు ఓరోజున ఒకరి చేతులు ఒకరు పట్టుకుని వనవిహారం చేస్తుండగా రాధ చేతిపక్కన ఉన్న తన చేయి నల్లగా ఉండటం చూసి దిగులు వడ్డాడట కృష్ణుడు. అప్పుడు యశోదమ్మ 'నాయనా! రాధమ్మ అసలు రంగు తెలియకుండా నువ్వు ఆమెపై రంగులు కలిపిన నీళ్లు పోయి అని సలహా ఇచ్చిందట. దాంతో నల్లనయ్య రాధమీద రంగునీళ్లు పోశాడట. ఈ హఠాత్పరిణామానికి విస్తుపోయిన రాధ తను కూడా కృష్ణుని మీద రంగులు కలిపిన నీరు చిలకరిస్తూ కృష్ణునికి అందకుండా బయటకు పరుగులు తీసిందట, ఇలా రాధాకృష్ణులిద్దరూ ఒకరి మీద ఒకరు రంగునీళ్లు పోసుకోవడం చూసిన పురజనులు... ఆనందోత్సాహాలతో ఆనాడు రంగులు పండుగ చేసుకున్నారట. సంతోషంగా ఉంటారని శాస్త్రోక్తం.

నాటి నుంచి ప్రతి ఫాల్గుణ పున్నమినాడు ప్రజలందరూ ఒకరినొకరు రంగులతో ముంచెత్తుకోవడం పెద్ద ఎత్తున పండుగలా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. హెూలికా పేరు మీదుగానేఉ హిరణ్యకశిపునికి హెూలిక అనే సోదరి ఉండేదట. ఆమెకు అనేక దుష్టశక్తులతోపాటు మంటలలో రూకినా కాలిపోని వరం ఉంది. హెూలిక చాలా దుష్టురాలు దుర్మార్గురాలు. పసిపిల్లలను ఎత్తుకుపోయేది. తన కుమారుడయిన ప్రహ్లాదుడు హరినామ స్మరణ మానకపోయేసరికి హెూలిక తన మేనల్లుడైన ప్రహ్లాదుణ్ణి ఒడిలో ర్చోబెట్టుకుని అగ్నిలో రూకించట. అయితే, పోలిక మాడిపోగా ప్రహ్లాదుడు సురక్షితంగా బయట పడ్డాడు. దుష్టరాక్షసి, పీడ వదిలిందన్న సంతోషంతో ప్రజలంతా ఆనందంతో ఒకరిపై ఒకరు రంగునీళ్లు చిమ్ముకుంటూ ఉత్సవం చేసుకున్నారట. హెూలిక అనే రా పేరు మీదుగా హెూలీ' అనే పేరు వచ్చిందట. ఇవే కాకుండా హెూలీ పండుగను వసంత రుతువు వస్తోందనడానికి సంకేతంగా భావిస్తారు. వసంతకాలం అంటే చెట్లు చిగిర్చి పూలు పూసే కాలం కదా ! అంటే మనలోని దుర్గుణాలనే ఎండుటాకులను రాల్చేసి వాటి స్థానంలో ఉల్లాసం, ఉత్సాహం అనే సుగుణాలతో కూడిన ఈ రోజున ఏం చేస్తే మంచిదంటే... మహాలక్ష్మి ఫాల్గుణ పూర్ణిమ నాడే పాలకడలి నుంచి ఆవిర్భవించిందని, అందుకే ఈ వేళ లక్ష్మీ అమ్మవారిని ఆరాధిస్తే సకల సంపదలు చేకూరతాయని పురాణోక్తి, ఈ రోజున బాలకృష్ణుని ఊయలలో వేసి ఊపుతారు. అందుకే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో డోలోత్సవంగా జరుపుకుంటారు. అయ్యప్ప పంబల రాజుకు కనపడింది ఫాల్గులు శు ద్ధ పూర్ణిమనాడేనన్న్ కనుక ఈ వేళ అయ్యప్పకు పూజలు చేస్తే మంచిదని విశ్వాసం. అలాగే ఈ వేళ రతీమన్మధులను పూజించడమూ మంచిదే. అదేవిధంగా పిల్లలకు ప్రాణహాని తలపెట్టే ధుండి అనే రాక్షసి పీడను వదిలించుకునేందుకు పరమేశ్వరుని ప్రసన్నం చేసుకోవాలి. హెూలీ పండుగ రోజున లేలేత మావిదిగుడ్లు తింటే సంవత్సరమంతా ప్రతి ఒక్కరు సంతోషంగా హెూలీ పండుగ జరుపుకోవాలి.



# రంజాన్ మాసంలో ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు

### మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కె.ఈశ్వర్



**హైదరాబాద్,మార్చి 17 (అక్షర వెలుగు):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యానికి అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లకు సంబంధించి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కె.ఈశ్వర్ బుధవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. మక్కామసీదు, షాహీ మసీదు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర హెూంమంత్రి మహమ్మద్ మెహమూద్ అలీ, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా ప్రకాశ్, ప్రభుత్వం పాల్గొన్నారుసలహాదారు ఏకే ఖాన్‌తో పాటు ఎమ్మెల్యేలు అమీన్ ఉల్ హసన్ జాఫారీ, రియాజుల్ హసన్ అఫెండి, కౌసర్ మొహియుద్దీన్, మౌజమ్ ఖాన్, అహ్మద్ బలాలా, అహ్మద్ పాషా ఖాద్రీ జాఫర్ హుస్సేన్ మెరాజ్, ఎం గోపాల్, కే వెంకటేష్, ఎం గోపీనాథ్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి మద్. నదీమ్, డైరెక్టర్ మైనార్టీ వెల్ఫేర్షానవాజ్ ఖాసీం, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్, కమిషనర్ సివిల్ సప్లయిస్ అనిల్‌కుమార్, ఇతర శాఖల అధికారులు.. ఈద్ కంటే ముందుగా పేదలకు రంజాన్ కానుక దుస్తులను పంపిణీ చేయాలని సమావేశంలో నిర్ణయించారు. తెలంగాణలో కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని మతాల పండుగలు జరుపుకోవాలని నిర్ణయించిందని ఈశ్వర్ తెలిపారు. రాష్ట్రంలో శాంతి సౌభ్రాతృత్వ వాతావరణంలో ఈద్ మరియు ఇతర పండుగలు జరుపుకుంటారు రంజాన్ ప్రారంభానికి ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మసీదుల దగ్గర అవసరమైన మరమ్మతు పనులు పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. నిరంతర విద్యుత్, నీటి సరఫరాతో పాటు రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ క్లీనింగ్ కూడా చేపడతామన్నారు. మసీదులు, ఈద్గాల దగ్గర మరుగుదొడ్లు, అభ్యంగన సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. రాత్రి పూట హెూటళ్లు, దుకాణాలు తెరిచి ఉంచాలని, బలవంతంగా మూసివేయవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత కోసం మసీదుల దగ్గర నుండి చెత్త చేరకుండా చూడాలని మంత్రి జిహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు

# మైనార్టీ పాఠశాల, కళాశాలల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

### రేకుర్తి బాలికల ప్రిన్సిపాల్ మోనిక సోనీ




**కరీంనగర్, కొత్తపల్లి మార్చి 17 (అక్షర వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మైనార్టీ గురుకుల ఆశ్రమ పాఠశాల, కళాశాలల్లో అడ్మిషన్లకు మైనార్టీ విద్యార్థినిలు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మోనిక సోనీ కోరారు. బుధవారం ప్రిన్సిపాల్ మోనిక మాట్లాడుతూ 5వ తరగతితో పాటు, 6, 7, 8 తరగతుల్లో మైనార్టీ బ్యాక్ లాగ్ ఖాళీలు, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి (40), బైపిసి గ్రూపుల్లో (40) సీట్లలో ప్రవేశం పొందుటకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఏప్రిల్ 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్థిని లకు పలు పోటీ పరీక్షలలో పాల్గొనేందుకు ఉచితంగా సివిల్స్ ఎగ్జామ్స్, ఎంసెట్, నీట్, అడ్వాన్స్ ఐఐటీ జేఈఈ కోచింగ్ సైతం ఇస్తున్నామన్నారు. కార్పోరేట్ స్కూల్ మాదిరిగా నాణ్యమైన ఉచిత విద్య తో పాటు అన్ని రకాల క్రీడలు, ఉచితనోట్ బుక్స్, టెస్ట్ బుక్స్, యూనిఫామ్, షూస్, ఇంటిని మరిపించేలా ఆహ్లాదకరమైన వాతావరణం, అన్ని రకాల హంగులతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఉచిత వసతి, పౌష్టికాహారం, రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు. మైనార్టీ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్ కు పునాది వేయాలని కోరారు. ఆసక్తి గల వారు ఆన్లైన్లో లేదా రేకుర్తి కంటి ఆసుపత్రి రోడ్ చౌరస్తాలో గల బాలికల రెసిడెన్షియల్ స్కూల్..కాలేజ్ కు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో వచ్చి నేరుగా రావాలని, మరిన్ని వివరాలకు 7331170843 నెంబర్‌పై సంప్రదించాలని పేర్కొన్నారు.


# టీఆర్ఎస్ పాలన సక్రమంగా ఉంటే ఈ అక్రమ అరెస్టులెందుకు?

### కరీంనగర్‌లో కాంగ్రెస్ శ్రేణుల అరెస్టుపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫైర్



**కరీంనగర్, మార్చి 17 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రం కేసీఆర్, కేటీఆర్ ల జాగీరు కాదని, అసలు వీళ్లిద్దరూ ప్రజలు ఎన్నుకున్న పాలకులా లేక నియంతలా అర్థం కావడం లేదని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు. గురువారం నగరంలో రాష్ట్ర మంత్రి కెటి రామారావు పర్యటన సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ శ్రేణుల అక్రమ అరెస్ట్ లను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటే..ఆ విశ్వాసం టిఆర్ఎస్ పాలకులకు ఉంటే ఈ అక్రమ నిర్బంధాలు ఉండవన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో కేటీఆర్ కూడా రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా ప్రతిపక్షాలను దిగ్బంధించడం పద్ధతి కాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్ర అసెంబ్లీలో గలాట సృష్టించినా,స్పీకర్ వెల్ లోకి వెళ్లి నా, సమ్మె, ధర్నా లు, రాస్తారోకో లు చేసి ప్రజా రంగ వ్యవస్థ కు ఆటంకం కలిగించినా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడు ఇలా అక్రమంగా అరెస్టు లు, నిర్బంధాలు చేయలేదని, చేస్తే వీళ్లు ఈరోజు ఈ పరిస్థితుల్లో ఉండకపోయే వారని అన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ పాలకులు కళ్లు తెరిచి ప్రతిపక్షాల అభ్యంతరాలను, వినతులను, విజ్ఞప్తులను అధికార గర్వంతో కాకుండా హుందాతనంగా సహృదయంతో స్వీకరించాలన్నారు. అప్పుడే ప్రతిపక్షాలకు, ప్రజలకు ప్రభుత్వం పై ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు. టిఆర్ఎస్ పాలకులు ఈ నిర్బంధాల ప్రక్రియను ఆపకుంటే రాబోయే రోజుల్లో ప్రజల తరపున ప్రతిపక్ష పార్టీగా ప్రజా ఉద్యమాలు, ప్రతిఘటనలు తప్పవని హెచ్చరించారు.

# కేటీఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**కరీంనగర్, మార్చి 17 (అక్షర వెలుగు):** ఐటి మున్సి పల్ శాఖ మంత్రి కేటీఆర్ కరీ ంనగర్ పర్యటన సందర్భంగా నగరంలోని పలువురు కాంగ్రెస్ నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసి నిర్బంధించడం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ నీ అధికార మదం ఎన్నో రోజులు ఉండదు. నీ పతనానికి నాంది పలికే రోజులు దగ్గర పడ్డాయి. ఖబడ్దార్ జాగ్రత్త అని హెచ్చరించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, లింగం పెళ్లి బాబు, నదీంతో పాటు పలువురిని ఉదయమే అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించడం జరిగింది. కరీంనగర్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ ను అర్ధరాత్రి అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ సమద్ నవాబ్ తో పాటు కుర్ర పోచయ్య, దీకొండ శేఖర్, షానిన్ షా, సానాది వెంకటేష్ను అరెస్టు చేసి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్ ను అరెస్టు చేసి కొత్తపెల్లి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. మంత్రి పర్యటన అనంతరం సొంత పూచీకత్తుపై పలువురు కాంగ్రెస్ నాయకులను విడుదల చేయడం జరిగింది.

# తునికాకు కట్టకు 3 రూపాయలు చెల్లించాలి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం,మర్చి 17(అక్షర వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ఆదివాసీ ప్రాంతాల్లో గిరిజన పేదలకు ప్రధాన వనరు గా ఉన్న తునికాకు 50 ఆకుల కట్టకు 3 రూపాయలు చెల్లించాలని ఆకు సేకరణ కార్మికులకు ప్రభుత్వం బకాయిపడిన బోనస్ లను వెంటనే చెల్లించాలని డెమోక్రసీ నాయకులు పున్నం.చంద్, ఆదిలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మల్లెలమడుగు చింతకుంట లో రేటు పెంపుదల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీశాఖ ఆదివాసీ ప్రాంతాలను ధ్వంసం చేస్తున్న పరిస్థితుల్లో ఆకు సేకరణ గణనీయంగా తగ్గిపోయిందని గిరిజన ప్రజలు ఆదాయం కోల్పోతున్నారని ఏజెన్సీ ప్రాంతాల్లో కళ్ళల అన్నిటికీ టెండర్లు వెంటనే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జాముల మంగ లక్ష్మి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న జీయర్ స్వామి దిష్టిబొమ్మ దహనం

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేస్ వెంటనే నమోదు చేయాలని డిమాండ్

పోలీస్ స్టేషన్లో మరియు తహశీల్దార్ కు కంప్లైంట్ ఇచ్చిన గిరిజన సంఘాలు

ఆదివాసీల ఇలవేల్పుపై విమర్శలు చేయడం చాలా బాధాకరం




**భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 17 (అక్షర వెలుగు):** చిన్న జీయర్ స్వామి మేడారంలో వెలిసిన మహిమగల తల్లులు సమ్మక్క- సారక్క దేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ అశ్వాపురం మండల కేంద్రం నందు నిరసన కార్యక్రమంకు భారీ ఎత్తున గిరిజన ప్రజానీకం పాల్గొన్నారు. అదివాసీ భవన్ నుండి ప్రదర్శన గా వేళ్ళీ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం అదివాసీ జాక్ అధ్యక్షుడు పోడియం అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంజా రామారావు (సర్పంచ్),ప్రసార కార్యదర్శి కోరెం రామారావు, పిసా కమిటీ మండల అధ్యక్షుడు చాప ముత్తయ్య,సర్పంచ్ లు బట్టా సత్యనారాయణ,పాయం భద్రమ్మ,కలేటి నరసింహారావు, కాక అశోక్,పర్శిక సూరిబాబు,కల్లూరి నరసింహారావు,పర్షిక రాజమ్మ,పోడియం సుజాత,ఉప సర్పంచ్ బూర్క అశోక్ మరియు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య చిత్రపటానికి పాలాభిషేకం



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 17 (అక్షర వెలుగు):** భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామం ఎస్టీ కాలనీ లో బుర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య పై కొంతమంది అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు తిరుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎక్కడో మూలన ఉన్న వారిని తీసుకొచ్చి పదవులు ఇచ్చి ఒక స్థాయికి తీసుకు వస్తే ఈరోజు వారే ఆయనకు వ్యతిరేకంగా గ్రూపులు తయారు చేస్తూ ఆయన మీదనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు అలాగే వేరే జిల్లా నుంచి పినపాక నియోజకవర్గం వచ్చి ఇక్కడ గ్రూపులు తయారు చేస్తూ ఉంటే డి సి సి గారి ఆధ్వర్యంలో వారిని ఎదుర్కోవడానికి సిద్ధమని అన్నారు మండల ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటనారాయణ మాట్లాడుతూ పొదెం వీరయ్య కల్మషం లేని మనిషి,ఆయనపై పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన కోసం ఎంతకైనా సిద్ధ పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ మండల పార్టీ కోశాధికారి కణితి కృష్ణ మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు గోనే రేణుక, కువ్వారపు వెంకటేష్ ,రసూల్ ఉమాప్రసాద్ ,ఖాజామియా కొరసా వెంకటేశ్వర్లు , కొరసా తిరుపతి బొల్లి కన్నారావు, అర్జున్ పూసం పార్వతి, కుంజా మహాలక్ష్మి భద్రమ్మ, యడమ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డును ప్రారంభించిన ఎంపీపీ గుమ్మడి గాంధీ



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 17 (అక్షర వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఎల్చిరెడ్డి పల్లి పంచాయతీ ఎస్సీ కాలనీ ఐదవ వార్డులో , ఐదు లక్షల రూపాయల ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో తలపెట్టిన సి సి రోడ్డు నిర్మాణాన్ని గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ. ఎల్చిరెడ్డిపల్లి పంచాయతీ వ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణం త్వరలోనే ఎమ్మెల్యే కోటాలో పూర్తి చేస్తామని అన్నారు. స్థానిక ఎల్చిరెడ్డి పల్లి యువనేత పోల్లిశెట్టి సత్తిబాబు, రోడ్డు నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఆయనను ఎంపీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగభూషణం, వార్డ్ నెంబర్ స్వరూప,శివ, శ్రీను,అశోక్,మహేందర్,దాసరి రవి, చీకటి రఘు, సాగర్,చిరంజీవి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఇన్సూరెన్స్ సదుపాయం: ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**మహమ్మదాబాద్, మార్చి 17 (అక్షర వెలుగు):** పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి ఇటీవలే ప్రమాద వశాత్తు చనిపోవడం తో, కొన్ని రోజుల క్రితం రైతు భీమా పథకం కింద 5 లక్షలు, విద్యుత్ డిపార్ట్మెంట్ నుండి 5 లక్షలు అందించారు. అతనికి టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద భీమా వర్తించింది. ఈ రోజు ఇందుకు సంబంధించి 2 లక్షల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందించిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి 2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్, గ్రామ తెరాస నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులలో ఐదుగురు వ్యక్తులపై పీడీ చట్టం నమోదు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 17 (అక్షర వెలుగు):** అక్రమంగా గంజాయిని తరలిస్తూ పట్టుబడి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కాబడిన ఐదుగురు వ్యక్తులపై జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల ప్రకారం ఎస్పీ సునీల్ దత్ ఐపీఎస్ గారితో పీడీ యాక్టును నమోదు చేయడం జరిగిందని దుమ్ముగూడెం దోమల రమేష్ తెలిపారు.ఖమ్మం జిల్లా జైలులో రిమాండ్లో ఉన్న ఈ ఐదుగురిని ఈ రోజు చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించినట్లు సిఐ తెలిపారు. మహమ్మద్ అస్ఫక్, మహమ్మద్ ఇమ్రాన్, సయ్యద్ నవీద్, మహ్మద్ ఆవాహీజ్, తిరుక్ రాజేష్లపై పీడీ యాక్టు నమోదు అయిందన్నారు.

## చిన్న జీయర్ స్వామిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర ఫిర్యాదు



**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, మార్చి 17 (అక్షర వెలుగు):** ఆదివాసీల ఆరాధ్యదైవం కోట్లాది మంది భక్తులు కొలిచే కొంగు బంగారం...శ్రీ సమ్మక్క సారలమ్మ ల వనదేవతల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన త్రిదండి చిన్న జీయర్ స్వామి పై ప్రభుత్వం వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా... ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయం నమ్మకాన్ని విశిష్టతను అగౌర పరిచే విధంగా అవహేళన గా మాట్లాడిన చిన్న జీయర్ స్వామి వ్యాఖ్యలు తెలంగాణ ప్రజానీకానికి ఆదివాసీల అందరికీ మనోబావాలు దెబ్బ తీసే విధంగా వున్నందున వెంటేనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున చిన్న జీయర్ స్వామి ని తెలంగాణ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, కమిటీ సభ్యులు కొమరం రామారావు, పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రాచల సీతారామచంద్రస్వామి వారి కళ్యాణమహోత్సవానికి

### గోటితో వలచిన తలంబ్రాలతో భద్రాచలం బయలుదేరిన భక్తులు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 17 (అక్షర వెలుగు):** పినపాక మండలం లోని ఏడూళ్ల బయ్యారం పంచాయతీ లోని సాయిబాబా ఆలయం నుంచి వందలాది మంది భక్తులు పాదయాత్ర గా భద్రాచలం బయలుదేరారు. కార్తీక మాసం నుండి హెూళి పండుగ వరకు మండలంలో వివిధ గ్రామాలలోని ఆలయాలలో గోటితో వడ్లను తలంబ్రాలుగా వలచి తలంబ్రాలను ఇరుముడి గా కట్టుకోని ఏడూళ్ల బయ్యారం సాయిబాబా ఆలయం నుంచి భక్తులు వందలాది గా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయానికి బయలుదేరి వెళ్లారు .

# మద్యం వ్యాపారుల దోపిడీ

### ఇష్టారాజ్యంగా దౌర్జన్యానికి పాల్పడుతున్న సిండికేట్ వ్యాపారులు



**గణపురం, మొగుళ్లపల్లి, మార్చి 17 ( అక్షర వెలుగు):** మండల కేంద్రంలోని మద్యం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కావాల్సిన బ్రాండ్ కోరితే లేదని దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారు. మండల కేంద్రంలో మద్యం సిండికేట్ వ్యాపారుల ఇష్టారాజ్యం కొనసాగుతుంది. కేవలం సిండికేట్ వ్యాపారుల నుంచి కొనుగోలు చేసిన మద్యాన్ని మాత్రమే బెల్టు షాపుల్లో అమ్మాలని ఇక్కడ నిబంధన.. కాగా మద్యం షాపు వద్దకు మద్యం ప్రియులు మద్యాన్ని ఖరీదు చేసుకోవడానికి రాగా వారికి సంబంధించిన బ్రాండ్ లేదని దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో మద్యం ప్రియులు సిండికేట్ వ్యాపారులతో గొడవ చేసుకుంటున్నారనే సమాచారం మేరకు పాత్రికేయులు అక్కడికి చేరుకున్నారు. ఆ యజమానికి మద్యం ప్రియులకు కావాల్సిన మద్యం ఇచ్చి పంపించమనగా నిరాకరించారు. చివరకు మద్యం ప్రియులు క్వాటర్ బాటిల్ ఇవ్వమన్న ఇవ్వలేదని మద్యం ప్రియులు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించి సిండికేట్ గా ఏర్పడి మద్యం ప్రియుల జేబులు కొల్లగొడుతున్న సిండికేట్ మద్యం షాపు యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, మద్యం షాపులను సీజ్ చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భూమికి బదులు భూమి కావాలి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి

### భూ నిర్వాసితుల డిమాండ్‌కు అండగా కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్ రెడ్డి



**గణపురం, చిట్యాల మార్చి 17 (అక్షర వెలుగు):** మంచిర్యాల నుంచి హన్మకొండ జిల్లా ఊరుగొండ వరకు నిర్మించే జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి బదులు భూమితో పాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని నవాబుపేట గ్రామ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... భూ నిర్వాసితులకు అండగా ఉంటామని తెలిపారు. ఈనెల 15న రోడ్డు నిర్మాణం కోసం వచ్చిన అధికారులను రైతుల పక్షాన నిలదీశామన్నారు. జాతీయ రహదారి నిర్మాణం తమకు అంగీకారమేనని అంతర్గతంగా రైతులు సమ్మతిని తెలుపుతున్నట్లు ఆమె వివరించారు. జాతీయ రహదారి ఏర్పడడంతో కొందరు వ్యక్తులు తమ ప్రాంతానికి ప్రాధాన్యత లభిస్తుందని భావిస్తున్నట్లు..అయితే భూమికి బదులు భూమి, ఇంటికొక ఉద్యోగం ఇస్తే తమకు సమ్మతమేననే భావాన్ని వ్యక్తపరిచినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతమైన తమ ప్రాంతానికి ప్రాధాన్యత ఏర్పడితే సంతోషిస్తామే కానీ.. అభివృద్ధిని ఏ మాత్రం అడ్డుకోబోమని తెలిపారు.

అర్హులైన అందరూ వ్యాక్సిన్ వేసుకోవాలి

## 12 -14 సంవత్సరాల పిల్లలకు వ్యాక్సిన్: డాక్టర్ జైపాల్



**గణపురం, మొగుళ్లపల్లి మార్చి 17 (అక్షర వెలుగు):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జైపాల్ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య కేంద్రంలో 12 -14 సంవత్సరాల పిల్లలకు కోవిడ్-19 కోర్బివ్యాక్స్ వేశామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జైపాల్ మాట్లాడుతూ... 2008, 09, 10 సంవత్సరాలలో పుట్టిన పిల్లలను వారి తల్లిదండ్రులు ఆధార్ కార్డుతో వ్యాక్సిన్ కొరకు వారి పిల్లలను తీసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొగుళ్లపల్లి వచ్చి పిల్లలకు వ్యాక్సిన్ వేయించు కోవాల్సిందిగా తెలియజేసినారు. అదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మా ఆరోగ్యశాఖకు సహకరించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దయామని, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, ఎంజెపి బి సి వెల్ఫేర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది ఫార్మసిస్ట్ విద్యాసాగర్, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, రాజు, ఏఎన్ఎం శ్రీలత, లావణ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ జోష్న, ఆశాలు అరుణ, సుమలత, స్వరూప పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి ఫీల్డ్ అసిస్టెంట్ల పాలాభిషేకం



పరిగి, మార్చి 17 (అక్షర వెలుగు) పట్టణంలో ని ఎమ్మెల్యే ఇంటి ఆవరణలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఎమ్మెల్యేకు నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్లు సన్మానించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని శాసనసభలో ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధమవ్వాలి



**మందమర్రి, మార్చి 17 (అక్షర వెలుగు):** రాబోయే పరీక్షలకు విద్యార్థులందరూ సర్వ సన్నిధులై, మంచి మార్కులు సాధించాలని మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య కళాశాల విద్యార్థులకు సూచించారు. మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం ప్రెషర్ కం ఫెవరల్ పార్టీని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో ఆనందంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య మాట్లాడుతూ, కరోనా మూలంగా గత రెండు సంవత్సరాలుగా కళాశాలలో ఇటువంటి వేడుకలు నిర్వహించడం లేకపోయామని, రెండు సంవత్సరాల అనంతరం ఇలాంటి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పరీక్షలకు ముందు విద్యార్థులకు మంచి ఆటవిడుపు లభించి, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి



**మందమర్రి, మార్చి 17 (అక్షర వెలుగు):** కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ, వాటిని, దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తలకు అమ్మడాని నిరసిస్తూ, అదేవిధంగా బొగ్గు క్షేత్రాలను వేలం ద్వారా అమ్మడాని నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన మార్చి 28,29 రెండు రోజుల దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని, విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిపై గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, దేశ సంపదను బడా పరిశ్రమలకు వ్యక్తులకు అమ్ముతున్నాడని ఆరోపించారు. సింగరేణి పరిధిలోని నాలుగు బొగ్గు క్షేత్రాల వేలంపాటను నిలిపివేయాలని సమ్మె డిమాండ్ లో పెట్టడం జరిగిందని, సింగరేణి కార్మికులు సైతం దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్, గని ఫిట్ ఇంచార్జ్ టేకుమట్ల తిరుపతి, యూనియన్ నాయకులు కాసం సమ్మయ్య, కే రాజ్ కుమార్, వెంకటస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలలోనే విద్యార్థులను చేర్పించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**గణపురం, మార్చి 17 (అక్షర వెలుగు):** ప్రభుత్వ కళాశాలలలోనే విద్యార్థులను చేర్పించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల అధ్యాపకులతో కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందిస్తున్న విద్యా సదుపాయాలపై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో రాష్ట్రస్థాయి కాంపిటీషన్ లో అత్యధిక మార్కులు సాధించిన ఉన్నత విద్యావంతులు లెక్చరర్లుగా నియమించబడతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు వారి ద్వారా విద్య నభ్యసించే గొప్ప అవకాశం లభిస్తోందని అన్నారు. అలాగే ప్రభుత్వం నాణ్యమైన విద్యా బోధన కొరకు అన్ని సౌకర్యాలతో కూడిన కళాశాల భవనాలు, తరగతి గదులు, ఆధునిక సౌకర్యాలు కల్పించి ఉచిత విద్యా బోధన చేస్తున్నందున ఇలాంటి అవకాశం జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యాంప్రసాద్, లెక్చరర్లు డి. సంధ్య, టి. శ్రీధర్, ఎ. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు స్వయంగా దరఖాస్తు చేసుకోండి :తహసీల్దార్ సంపతి శ్రీనివాస్



**మందమర్రి, మార్చి 17 (అక్షర వెలుగు):** మందమర్రి రెవెన్యూ పరిధిలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,ఇతర ధ్రువీకరణ పత్రాల కొరకు దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులు మధ్యవర్తులను నమ్మకోకుండా స్వయంగా తహశీల్దార్ కార్యాలయంకు వచ్చి, దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మందమర్రి మండల తహసీల్దార్ సంపతి శ్రీనివాస్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ, దరఖాస్తుదారులు మధ్యవర్తులను సంప్రదించటం వలన దరఖాస్తుదారల సమయం, ధనం వృధా అవుతుండటం తోపాటు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది సమయం సైతం వృధా అవుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు స్వచ్ఛందంగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వ అధికారులు కృషి చేస్తారని తెలిపారు. మండల రెవెన్యూ పరిధిలోని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇతర ధ్రువీకరణ పత్రాలు, భూ సమస్యల పరిష్కారానికై దరఖాస్తుదారులు స్వయంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా మందమర్రి మండలంలో అక్రమ పిడిఎస్ బియ్యం రవాణాను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## శాంతియుతంగా హెూళీ పండుగ జరుపుకోవాలి

### 6 వార్డు మెంబర్ ఎండి జహిరుద్దిన్



**దోమ, మార్చి 17 (అక్షర వెలుగు):** మత సామరస్యాలకు ప్రతీకగా హెూలీ పండుగ జరుపుకోవాలని గొడుగొని పల్లి 6 వార్డుకు చెందిన జహిరుద్దిన్ అన్నారు. సంవత్సరంలో ఒకసారి వచ్చే పండుగ ఇది అందరూ ఏకతాటిపై కలిసి మెలసి కుల మత భేదం లేకుండా శాంతియుతంగా, ఇతరులను ఏ హని జరగకుండా జరుపు కోవాలి అని జహిరుద్దిన్ తెలిపారు.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

# ఆరోగ్యవంతుడైన కార్మికుడు సంస్థ అభివృద్ధికి దోహదపడుతాడు



**మందమర్రి, మార్చి 17 (అక్షర వెలుగు):** సింగరేణిలో పనిచేసే ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబానికి చక్కగా చూసుకోవడంతో పాటు, సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకొనుటకు దోహదపడతాడని సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ పేర్కొన్నారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో మందమర్రి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన 56వ క్రీడా వార్షికోత్సవాలకు ఆయన, ఏరియా సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ, సంస్థ ఉద్యోగుల కొరకు సింగరేణి యాజమాన్యం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నందని, అందులో భాగంగానే క్రీడల పై ప్రత్యేక దృష్టి పెడుతుందని తెలిపారు. మందమర్రి ఏరియాలోని మందమర్రి పట్టణంలో గల సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం, బెల్లంపల్లి పట్టణం లోని ఏఎంసి మైదానం, రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియం లను విద్యుత్ దీపాలతో, ఉద్యోగులకు, క్రీడాకారులకు అనుకూలంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, వీటిని ఉద్యోగులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 9 ఇండోర్, 9 అవుట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించామని, క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులు ఏరియా, కంపెనీ స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి, మందమర్రి ఏరియా నుండి కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రీడాపోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షులు జక్కా రెడ్డి, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ (ఏజిఎం) వెంకటేశ్వర్లు, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ వరప్రసాద్, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి ఆసిఫ్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ చిన్నయ్య, గ్రౌండ్ ఇంచార్జ్ నస్పూరి తిరుపతి, సింగరేణి కార్మికులు, అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు బానిసలుగా మార్చడానికి కుట్ర



**మందమర్రి, మార్చి 17 (అక్షర వెలుగు):** ఎంతో కార్మికుల పోరాటం, త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను అధికార బలంతో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు వరంగా, కార్మిక వర్గానికి శాపంగా,కార్పొరేట్లకు కార్మికులను బానిసలుగా మార్చడానికి చేస్తున్న కుతంత్రంలో భాగమే లేబర్ కోడ్ లను తీసుకురావడం జరుగుతుందని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) మందమర్రి డివిజన్ కార్యదర్శి దూలం శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం ఆయన మందమర్రి డివిజన్ పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్ లకు అనుకూలమైన లేబర్ కోడ్ లను విరమించుకోవాలని మార్చి 28, 29న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం అంతా ఐక్యంగా పాల్గొనాలి పిలుపు నిచ్చారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చినప్పటినుండి ఒంటెద్దు పోకడపోతు కార్పొరేట్లకు ఎర్రతివాచీ పరుస్తుందని, దేశంలోని దేశ వారసత్వ సంపదలను కార్పొరేట్లకు కారుచౌకగా అమ్ముతూ, దేశ వెన్నెముకలైన, దేశ సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గంపైన పెద్ద ఎత్తున దాడికి పాల్పడుతోంది. తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. లేబర్ కోడ్ల ద్వారా రాబోయే రోజుల్లో కార్మిక వర్గంపైన, కార్మిక హక్కులపైన ఒకే సమయంలో దాడి చేసే కుట్రకు మోడీ ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. కార్మిక వర్గం అంతా ఐక్యంగా వర్గపోరాటంతో పోరాడకపోతే తిరిగి కార్మిక వర్గం బానిసత్వంలోకి పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక వర్గ పోరాటాలు నిరంకుశత్వ పోకడలకు గుణపాఠంగా నిలబడతాయని, విజయాలను సాధిస్తాయని పేర్కొన్నారు. కార్మిక వర్గం అంతా మార్చి 28, 29న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగస్వాములు అయ్యి, సమ్మెను విజయవంతం చేయాలని కోరారు

# తాటిపర్తిలో మళ్లీ చిరుత కలకలం, బలైన రెండు లేగదూడలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 17 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల పరిధిలో నీ తాటిపర్తి గ్రామంలో గత కొన్ని నెలల నుండి చిరుత సంచరిస్తున్న విషయం అందరికీ తెలిసినదే కానీ దాని పట్టుకోవడంలో జాప్యం జరగడంతో లేగదూడలు, రైతులు బలవుతున్నారు. తాటిపర్తి గ్రామానికి చెందిన బైకని అంజయ్య పశువుల పాక పైన రాత్రి చిరుత దాడి చేసి రెండు లేగదూడలను తిని వేసింది. ఫారెస్టు శాఖ అధికారులు చూసి వెళ్లారు. చనిపోయిన లేగ దూడల కాపరి రైతుకు నష్టపరిహారం చెల్లించి, రైతులను ఆదుకోవాలని కోరారు. చిరుతను సాధ్యమైనంత తొందరగా పట్టుకోవాలని గ్రామ సర్పంచ్ దూస రమేష్, గ్రామస్తులు, రైతులు కోరారు. పశువుల మీదనే ఆధార పడిన కుటుంబాలు బయాందోళనకు గురౌతున్నారు.

# మానవత్వం చాటుకున్న రంగారెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్: జడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్



**ఇబ్రహీంపట్నం, మార్చి 17 (అక్షర వెలుగు):** భూపతిగళ్ళ మహిపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నల్లకంచ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల(బాలికలు) విద్యార్థినులు గత కొన్ని రోజులుగా తాగడానికి వాటర్ లేక చాలా ఇబ్బంది పడుతున్నాం అని చాలా సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకపోయినా ఎవరు పట్టించుకోకపోవడంతో తాగు నీటి సమస్య విషయం జెడ్పీటీసీ మహిపాల్ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే రంగారెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్ స్పందిస్తూ మానవతా దృక్పథంతో ఈ రోజు సాయంత్రం ప్రభుత్వం చేయలేని పనిని తన సొంత ఖర్చులతో బోరు వేయించడం జరిగింది. అంతేకాకుండా ఇంకా ఎటువంటి అవసరం వచ్చిన తాను తీరుస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది .ఈ విషయానికి ప్రిన్సిపాల్ లీలావతి మరియు విద్యార్థినులు మహిపాల్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి మంచి మనుషుల మధ్య ఇబ్రహీంపట్నం మండలంలో ఉండడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళ బాల శివుడు మరియు ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు మంకాల కరుణాకర్ , నల్లకంచ ప్రేరెంట్స్ కమిటీ చైర్మన్ పద్మారావు ఇబ్రహీంపట్నం పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లెల బాలకిషన్, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు

# తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రజలందరికీ హెూలీ పండగ శుభాకాంక్షలు

## కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివ కుమార్



**ఇబ్రహీంపట్నం,మార్చి 17 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ మున్సిపాలిటీ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా, హెూలీ పండుగను జరుపు కోవాలని కరోనా నిబంధనలు పాటస్తూ జాగ్రత్తగా ఎవరికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని కోరారు.

# ఆదర్శ రైతులను విధుల్లోకి తీసుకోవాలి

## ఆదర్శ రైతుల సంఘం డివిజన్ అధ్యక్షుడు జంగిలి నాగరాజు



**మునుగోడు, మార్చి 17 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలో తొలగించబడిన పదహారు వేల మంది ఆదర్శ రైతులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదర్శ రైతుల సంఘం మునుగోడు డివిజన్ అధ్యక్షుడు జంగిలి నాగరాజు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి గ్రామంలోని 250 రైతు కుటుంబాలకు ఒక ఆదర్శ రైతును నియమిస్తే రైతులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వుండి రైతులకు ప్రయోజనం కలిగే విధంగా వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉన్న పద్నాలుగు శాఖలకు సేవలందించామని తెలిపారు ఆనాటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఇచ్చే గౌరవ వేతనంతో తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ప్రజానీకానికి సేవలు అందించిన ఆదర్శ రైతులను తీసివేయడం జరిగినది ఇకనైన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు పెద్ద మనసు చేసుకొని మా ఆదర్శ రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

# హిల్ కాలనీలో అగ్ని ప్రమాదం, 2.50 వేల ఆస్తి నష్టం

**నాగార్జున సాగర్, మార్చి 17 (అక్షర వెలుగు):** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ 2వ వార్డులో బుధవారం అర్ధరాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో మల్లిఖార్జునరెడ్డి కి చెందిన పశువుల పాకలో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించింది.పెద్ద,పెద్ద మంటలను గమనించిన స్థానికులు మున్సిపాలిటీ ట్యాంకర్, నీళ్ల బకెట్లతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. అర్ధరాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక గేదె,దూడ మృతి చెందగా రెండు ట్రాక్టర్ల గడ్డి వాము కాలి బూడిద పాలయింది.పశువుల పాక సమీపంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండటం గతంలో ట్రాన్సఫార్మర్ నుండి రెండు,మూడు సార్లు చిన్న పాటి మంటలు వస్తే ఆర్పేశామని అప్పుడు ఎలాంటి సంఘటన జరగలేదని బుధవారం అర్ధరాత్రి దాదాపు 2 గంటల సమయంలో ట్రాన్స్ఫర్మర్ నుండి మంటలు రావడంతోనే అగ్నిప్రమాదం జరిగిందని యజమాని మల్లిఖార్జునరెడ్డి తెలిపారు.సుమారు 2లక్ష 50 వేల వరకు అష్టి నష్టం జరిగిందని తెలిపారు.పెద్దవూర ఆర్.ఐ పంచనామా నిర్వహించి అధికారులకు నివేదికను అందజేస్తామని తెలిపారు.తగు విచారణ జరిపి న్యాయం చేయాలని యజమాని మల్లికార్జునరెడ్డి ప్రభుత్వానికి వేడుకున్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యక్తులను తరిమి కోట్టాలి

## చినజీయర్ స్వామి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వేముల భారతి డిమాండ్

## దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు వేముల భారతి



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 17 (అక్షరవెలుగు):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన ప్రకృతి వన దేవతలు అయినటువంటి మేడారం సమ్మక్క సారలమ్మలను దేవతలే కాదు సాక్షాత్తు భూలోకము నుంచి ఊడి పడ్డారా అంటూ చినజీయర్ స్వామి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు వేముల భారతి ఖండించారు. చినజీయార్ మాట్లాడిన వ్యాఖ్యలను తెలంగాణ ప్రజల క్షమించరని, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సంచలన వాఖ్యలు చేసిన చినజీయర్ స్వామిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ ప్రొటక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు వేముల భారతి డిమాండ్ చేశారు.

# కనకయ్య కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి



**ములుగు, మార్చి 17 (అక్షర వెలుగు):** తాడ్వాయి మండల కేంద్రంలో ఇటీవల తాడ్వాయి మండలం ఎల్బాక పడిగపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు తాడి చెట్టు పైనుండి పడి మరణించిన బుర్ర కనకయ్య గారి కుటుంబాన్ని ఈరోజు పరామర్శించి మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి 2000రూపాయల ఆర్థిక సహాయం అందించిన వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి గారు, ఏదైనా అవసరంఉంటె నేను మరియు వైస్సార్ తెలంగాణ పార్టీ మండల నాయకులూ , గ్రామా నాయకులూ మీ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు బాగే నరసింహులు గారు, సీనియర్ నాయకులు గంగసాని మహేష్ రెడ్డి నువ్వుల దేవేందర్ ఉపేందర్ తోట రెడ్డి జైపాల్ రెడ్డి మల్లెల ప్రవీణ్ విరసం నాగేశ్వరరావు వట్టం విష్ణు, పిట్టల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న జీయర్ స్వామి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

## మాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి



**ములుగు, మార్చి 17 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన జీయర్ స్వామి మేడారం సమ్మక్క- సారలమ్ములు అసలు దేవతలు కాదు వారిని దర్శించడానికి ఎందుకు వెళ్తున్నారని దేవతల పేరిట వ్యాపారం చేస్తున్నారని గిరిజన దేవతలను ఖించపరిచేలా మాట్లాడి నందుకు వెంటనే గిరిజన బిడ్డలకు క్షమాపణ చెప్పాలని గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి గారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవతలకు దేవుళ్ళకు అర్థం తెలియని చిన జీయర్ స్వామి గారు హాస్యాస్పదం అన్నారు ఒక మనిషి ఇంకొక మనిషి కొరకు త్యాగం చేయడమే దైవత్వం కానీ రెండు నామాలు పెట్టుకుని రెండు కాళ్లకు దండాలు పెట్టించుకుంటే దానిని దైవత్వం అనరని అన్నారు దైవత్వం అనేది సాటి మనిషి బాగు కోసం చేసే పోరాటం అని అంతేకానీ దండాలు పెట్టించుకోవడం కాళ్ళు మొక్కించుకోవడం ఆభరణాలు ధరిస్తే దైవత్వం కాదు అని అన్నారు ఆ రోజున సామంత రాజులైన మేడారం మేడరాజుల కుటుంబం వారి ప్రాంతం కోసం ప్రాణత్యాగం చేశారు అందుకే ఆ ప్రాంత ప్రజలు వారి దైవంగా భావిస్తారని అన్నారు ఒకరి నమ్మకాలను ఖించపరిచేలా మాట్లాడడం చిన జీయర్ గారికి లేదని అన్నారు ఎవరి నమ్మకాలు వారివి అని అన్నారు మేడారం జాతర సందర్భంగా గిరిజన దేవతలు బంగారు ఆభరణాలు అడగలేదు కోట్ల కానుకలు అడగలేదు ప్రసాదం పేరిట కోట్లు దోచుకోలేదు దర్శనానికి టిక్కెట్ ధరలు పెట్టి డబ్బులు దండుకోలేదు కేవలం ఎదురుకోళ్ల బెల్లంతో కూడిన బంగారం శివసత్తుల పూనకాలు కుంకుమ భరణితో సమ్మక్క దేవత ఆగమనం తప్ప వనదేవతలు వ్యాపారం చేయలేదని అన్నారు 120 కోట్లతో సమతా మూర్తి విగ్రహం పెట్టిన మీరు వ్యాపారం చేశారు ఎవరి ఇంటికి అయిన రావాలంటే లక్షల్లో జీతాన్ని అడిగే మీరు వ్యాపారం చేశారు తప్ప వారు ఎప్పుడు వ్యాపారం చేయలేదని అన్నారు సమ్మక్క- సారలమ్మలు నమ్మకానికి ప్రతీక తప్ప వారు ఎప్పుడు దేవతలని ప్రకటించుకోలేదు మీలాగా అని అన్నారు ఇంకోసారి గిరిజన దేవతలను గిరిజన బిడ్డల నమ్మకాలను ఖించపరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు సమ్మక్క- సారలమ్మ దేవతలను ఖించపరిచేలా మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, మార్చి 17 (అక్షర వెలుగు):** తాడ్వాయి మండలం లోని మేడారం సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య గారి తల్లి సాలక్క గారు ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్నీ కాడారి శ్రీనివాస్ గారి తల్లి నాగలక్ష్మి ఎలుబాక గ్రామానికి చెందిన బుర్ర కనకయ్య గౌడ్ గారు ఇటీవలే తాటి చెట్టు మీద నుండి మరణించగా వారి కుటుంబాన్నీ పరామర్శించి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి తాడ్వాయి ములుగు మండలాల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి ఎండీ చాంద్ పాషా సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పిరిల వెంకన్న సర్పంచ్ రేగ కల్యాణి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మట్టే వాడ తిరుపతి ఆత్మ డైరెక్టర్ ఆకు తోట చంద్ర మౌళి సీతక్క యువసేన మండల అధ్యక్షుడు చర్ప రవీందర్ సహకార సంఘం డైరెక్టర్ మల్లయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గజ్జెల ప్రసాద్ మేడం రమణ కర్ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు నరేందర్ సుధాకర్ నర్సింహులు రాజయ్య వెంకట్ రెడ్డి స్వామి నారాయణ సంభ శివ రావు మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# దమ్ముంటే కేసీఆర్‌ను కరీంనగర్లో పోటీ చేయించు

## బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం



**కరీంనగర్, మార్చి 17 (అక్షర వెలుగు):** మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కరీంనగర్ పర్యటనలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలు అవగాహనా రాహిత్యమనీ, మంత్రి కేటీఆర్‌కు దమ్ముంటే ఆయన అయ్యా కెసిఆర్ ను కరీంనగర్లో పోటీకి దించితే బిజెపి తడాఖా చూపిస్తామని బీజేపీ నేత, మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం అన్నారు. గురువారం కరీంనగర్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా బండి సంజయ్ రెండుసార్లు ఓడిపోయిన , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా దాదాపు లక్షల పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారని, బండి సంజయ్ గెలిచిన పార్లమెంట్ పరిధిలో ఎన్ని అసెంబ్లీ స్థానాల్లో ఉంటాయో , ఆయా అసెంబ్లీ ప్రాంతాల్లో ఎంత మెజార్టీ వచ్చిందో మంత్రి కేటీఆర్ తెలుసుకుని మాట్లాడితే మంచిదన్నారు. కేటీఆర్ సోయి లేకుండా, అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఆయన తండ్రి కేసీఆర్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు పార్లమెంట్‌కు ఎలాంటి ప్రయోజనం చేకూర్చారని ఆయన ప్రశ్నించారు. నగర ప్రజలకు కావాల్సింది తీగల బ్రిడ్జ్, మానేరు రివర్ ఫ్రంట్ కాదని, ముందు నగరంలోని రోడ్లు, సమయానికి తాగునీరు అందిస్తే సంతోషిస్తారని ఆయన హితవు పలికారు. మున్సిపల్ కార్పోరేషన్ లో విలీనం చేసిన గ్రామాలు నేడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, వాటిని లక్ష్యంతో కరీంనగర్లో కలిపారని ఆయన మండిపడ్డారు. కెసిఆర్, కేటీఆర్ కు రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ తెలంగాణ అభివృద్ధిపై లేదని, అందుకే మంత్రి కేటీఆర్ కరీంనగర్ పర్యటన రాజకీయ ఉపన్యాసం కోసం వచ్చినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు . ముఖ్యంగా మంత్రి కేటీఆర్ పర్యటన లో కరీంనగర్ పట్టణంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీలు కటౌట్లు ఏర్పాటు చేస్తే మున్సిపల్ యంత్రాంగం ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. లో కూడా బిజెపి కి సంబంధించిన అనేక కార్యక్రమాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ యంత్రాంగం వెంటనే తొలగించిందని, మరికొందరికి జరిమానాలు కూడా విధించిందని తెలిపారు. మరి టిఆర్ఎస్ పార్టీకి ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో నిబంధనలు, జరిమానాలు ఉండవా అనే విషయం మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేయాలని, నిబంధనలను అతిక్రమించిన టీఆర్ఎస్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనాపట్ల స్వామి,కటకం లోకేష్, బోయిన్ పల్లి ప్రవీణ్ రావు,పొన్నం మొండయ్య గౌడ్,కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, కాసర్ల ఆనంద్, పెద్దపెల్లి జితేందర్ ,చొప్పరి వేణు,జోన్ల ప్రెసిడెంట్‌లు నరహరి లక్ష్మారెడ్డి, పాదం శివరాజ్ యువ మోర్చా నాయకులు బండారి గాయత్రి, ఈసారి జశ్వంత్,తణుకు సాయి, దిండిగాల మధు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com